తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
17, జూన్, 2026



# రాజోలి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- రైతుల సమస్యలపై ఆరా**
**- అభివృద్ధి పనులపై అధికారులకు దిశానిర్దేశం**
**- పీహెచ్‌సీలో సిబ్బంది షోకాజ్ నోటీసులకు ఆదేశం**

**రాజోలి, జూన్ 16 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం రాజోలి మండల కేంద్రంలో పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, జొన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాజరు రిజిస్టర్‌ను పరిశీలించగా రంజిత్ కుమార్, కిష్టమ్మ అనే ఇద్దరు సిబ్బంది పలురోజులుగా విధులకు హాజరు కాకపోవడం, హాజరు రిజిస్టర్‌లో సంతకాలు లేకపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. అనంతరం తుమ్మిళ్ల గ్రామంలోని ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో అవసరమైన రోడ్లు, మౌలిక సదుపాయాల గురించి ప్రజలు వివరించారు. కస్తూర్బా పాఠశాల, ఆరోగ్య కేంద్రం వద్ద సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్, మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎస్సై గోకారి, సర్పంచ్ గంగిరెడ్డి, ఉప సర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే నా ప్రాధాన్యత..!

**- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం**
**- జనగామలోనే అత్యధిక సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**
**- నీలిమ హాస్పిటల్ ద్వారా వేలాదిమందికి ఉచిత వైద్య సేవలు**
**- నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి వెనుకడుగు లేదు**
**- చేర్యాలలో లబ్ధిదారులకు రూ.11.66 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**
**- జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల, జూన్ 16 (జనంసాక్షి):** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేర్యాల పట్టణంతో పాటు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ. 11 లక్షల 66 వేల విలువైన 55 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నియోజకవర్గంగా జనగామనే అని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించేందు కు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు



ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ముందు గా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని సూచించారు. అవసరమైన పరిస్థితుల్లో తమ నీలిమ హాస్పిటల్ సేవలను కూడా వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లబ్ధిదారులు, ఉన్నారు.

# పట్టణ పరిశుద్ధతే మా బాధ్యత

**- పట్టణ పరిశుద్ధత పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి**
**- రోడ్లపై వీధులలో చెత్త చెదారం వెయ్యకూడదు**
**- వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**- చెత్త చెత్త బండికి వెయ్యాలి**
**- చెరువులలో ,రోడ్ల పైన చెత్త వెయ్యకూడదు**
**- మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ**

**సంగారెడ్డి జూన్ 16 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణ పరిశుభ్రంగా ఉంచుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిది చెత్త చెరువులలో రోడ్లపై వేయకూడదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , చెత్త రోడ్లపై చెరువులలో వేయడంతో అనారోగ్యాలకు గురవుతారని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు మంగళవారం సంగారెడ్డి పట్టణంలో బొబ్బిలి కుంట చెత్త చెదారంతో నిండిపోయిన



సమాచారాన్ని అందుకుని మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్‌కుమార్ వైస్ చైర్మన్ షఫీ , సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి లు ప్రత్యక్షంగా పరిశీలించి శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రజల ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు రోడ్లపై కాలువల్లో చెరువులలో పరిసరాల ప్రాంతాల్లో చెత్త వెయ్యవద్దని పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని మీ వార్డులలో వచ్చే చెత్త సేకరించే బండికి వేయాలని



వారు కోరారు. వర్షాకాలం కావడంతో చెత్తను రోడ్లపై వేసి అశుభ్రతకు చోటు ఇవ్వద్దని చెత్త రోడ్లపై పెరుగకపోవ డంతో అనారోగ్యాలకు గురవుతారని వారన్నారు మీ పరిసరాలు బాగుంటేనే మీ ఆరోగ్యం బాగుంటుం దని వారు సూచించారు

ఎవరైనా రోడ్లపై కుంటలలో చెరువులలో గుంతలలో చెత్త వేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రతి వార్డు కౌన్సిలర్లు బాధ్యతగా తీసుకొని ప్రజలు రోడ్లపై చెత్త చెదారం వెయ్యకుండా చూసే బాధ్యత కౌన్సిలర్ అయదని అన్నారు

# హెడ్ కుక్, వాచ్‌మెన్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**కృష్ణ, జూన్ 16 (జనంసాక్షి):** కృష్ణ మండల హిందుపూర్ శివారులోని కేజీబీవీలో ఒక హెడ్ కుక్ ఒక డే వాచ్ వుమన్ పోస్టు ఖాళీగా ఉన్నందున, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల జూన్ 17 నుండి జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకోవా లని మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థు లు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు పెద్ద సమూహాలకు వంట చేసిన అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. డే వాచ్ వుమన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై, స్థానికంగా నివ సించే మహిళలు అయి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలనీఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువ పత్రాల ప్రతులతో కలిసి మండల విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## అక్రమంగా చెట్ల నరికివేత

**- అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు**



**పుల్కల్, జూన్ 16 (జనంసాక్షి):** అక్రమంగా చెట్లు నరికి వేస్తున్నారని అందుకున్న సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు స్పందించారు. మండ లంలోని ముద్దాయిపేట శివారులో చింత, ఇప్పచెట్లుకు సంబంధించిన కట్టెల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకొని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వం పచ్చని చెట్లను నరికి వేయడం నేరమని చెబుతుంటే కొందరు దళారులు అక్రమంగా చెట్లను నరికివేస్తున్నారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్మిషన్ లేనిది ఎటువంటి చెట్లను అయినా నరికి వేస్తే చట్టరిత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు. అయినా కొందరు దళారులు రెచ్చిపోతున్నారు. పర్మిషన్ లేకున్నా వారి ఇష్టానుసారంగా చెట్లను నరికివేసి దళారులకు అమ్ముకుంటున్నారు. అటు వంటి దుండగులపై నిఘా ఏర్పాటుచేసి అడ్డుకట్ట వేయాలని ప్రజలు వాపోతున్నారు.

## ఉపాధ్యాయుల వినూత్న ఆలోచన



**పుల్కల్, జూన్ 16 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలో కొత్తగా చేరే విద్యార్థుల కోసం మంగళవారం మండలంలోని పెద్ద రెడ్డి పేట ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతిలో చేరేందుకు వస్తున్న విద్యార్థుల కోసం ఉపాధ్యాయులతో పాటు నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు వరుసగా నిలబడి ఒకటో తరగతిలో చేరేందుకు వస్తున్న విద్యార్థులకు పుష్పగుచ్చాలతో రండి రండి స్వాగతం అంటూ పాట పాడుతూ స్వాగతం పలికారు. చిన్నారులను ఆకర్షించేందుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషాన్నిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కల్వకుర్తి అభివృద్ధే నా ధ్యేయం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**కల్వకుర్తిరూరల్, జూన్16, (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోనిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నేరుగా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పిస్తున్న 'Way2News డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వ్యవసాయ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రహదారులు, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన పేర్కొన్నారు.'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి మొత్తం 235 కాల్స్ రాగా, అందులో 62 మంది ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.వారి సమస్యలపై వివరణ ఇవ్వడంతో పాటు పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. కాల్ ద్వారా సంప్రదించలేకపోయిన



ప్రజలు నేరుగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచించారు. ప్రజలసమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు**



**వెల్దండ జూన్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని చేర్కూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు, అనంతరం సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా విని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు, అలాగే మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ శ్రీనివాసులు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బాలరాజు,పాఠశాల హెచ్ఎం మౌనిక,కేశమోని జంగయ్య,అల్లే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మేము సైతం

**- పాఠశాలకు చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థులు**
**- పుల్కల్ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల చేరిక**
**- అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి**

**సంగారెడ్డి, జూన్16 (జనంసాక్షి) :** తాము చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలని తపనతో పుల్కల్ ప్రభుత్వ పాఠశాలకు 2003-2004 పూర్వ విద్యార్థులు చేయూతనిచ్చారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, ఉపాధ్యాయులు చందేశ్వర్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పుల్కల్ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 5 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... స్థానికంగా ఉండే ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధనతోపాటు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి మాట్లాడుతూ...



2003-2004 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రవికుమార్ స్వామి, శివశంకర్, నర్సింలు పాఠశాల డెవలప్మెంట్ కోసం తమకు తోచినంత రూ.11,500 /-ఇవ్వడం అభినందనీయమన్నారు. తమ పాఠశాలలో ఉత్తమమైన ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని గ్రామానికి చెందిన బడి ఈడు పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల, జ్యోతిలక్ష్మి, సుజాత, మాధురి, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

**- మాజీ ఎంపీపీ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**
**- ఈ నెల 19న చేర్యాలలో మెగా రక్తదాన శిబిరం**

**చేర్యాల జూన్ 16, (జనంసాక్షి) :** ఈ నెల 19వ తేదీన శుక్రవారం చేర్యాల అక్షయ హాస్పిటల్‌లో న్యూ మలక్‌పేట్ హైదారాబాద్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీపీ, అక్షయ ఆసుపత్రి డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని దానలకంటే రక్త దానం, అవయవదానం ముఖ్యమైనదన్నారు. 120 రోజుల తర్వాత రక్త కణాలు నశిస్తాయి కాబట్టి వాటిని అవసరం ఉన్నవారికి దానం చేయడం వలన వారి ప్రాణాలను నిలబెట్టిన వారు అవుతారని అన్నారు. 45 కిలోలు బరువు ఉండి 18నుంచి65 వయసు గల వ్యక్తులు ఎవరైనా రక్తదానం చేయవచ్చు న్నారు. రక్త దానం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్ హాజరు కానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యూ మలక్‌పేట్ హైదారాబాద్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి పిన్న రమేష్ మాట్లా డుతూ.. రక్తదానం చేసిన వారికి అన్ని టెస్టు లు చేసి రిపోర్ట్స్ సాయంత్రం లోపు వారికి వాట్సప్ ద్వార పంపుతామన్నారు. ఎవరైతే రక్తదానం చేస్తారో వారికి సర్టిఫికెట్ తోపాటు వారికి ఎప్పుడూ ఎక్కడ బ్లడ్ అవసరం ఉన్నా ఎలాంటి చార్జెస్ లేకుండా ఉచితంగా పంపిస్తామని తెలిపారు.ఈ రక్తదాన శిబిరానికి చుట్టుపక్కల



పరిసర ప్రాంత యువకులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిట్యాల, లెనిన్ నగర్ సర్పంచ్‌లు జానకి క్రిష్ణలీల-స్వామి, దాసరి పర్శరాములు, డాక్టర్ రామగళ్ళ భూవన్ చతుర్వేది, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి పిన్న రమేష్, గూడ నాగశేఖర్ రెడ్డి, ఉప్పల రాములు, బసవగళ్ళ రమేష్, ర్యాకం ప్రభాకర్, గదరాజు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు భాస్కర్ రెడ్డికి ఘన సన్మానం



**న్యాల్‌కల్, జూన్ 16, (జనంసాక్షి) :** న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తపల్లి భాస్కర్ రెడ్డిని మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. మండలంలోని అత్నూర్ గ్రామ సర్పంచ్ అర్చన పాటిల్, నాయకుడు యాదవరావు పాటిల్ ఆధ్వర్యంలో.. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి స్వగ్రామం మిర్జాపూర్ (ఎన్) కు చేరుకొని శాలువ, పూలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అత్నూర్ గ్రామ అభివృద్ధికి తనవంతుగా చేయూతను అందిస్తానని కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు యాదవరావు పాటిల్, చాంద్ పాషా, గుండన్న, శంకర్, ముస్తఫా, నహీముద్దీన్, రఫీ ఉద్దీన్, మధు, శివాజీ గౌడ్, సంతోష్, సతీష్, రఫీ, జహంగీర్ పాల్గొన్నారు.

## గ్రామ దేవత పునప్రతిష్ఠాపన
# మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**న్యాల్‌కల్, జూన్ 16, (జనంసాక్షి) :** న్యాల్‌కల్ మండలం, రేజింతల్ గ్రామంలో ఈ నెల 28, 29, 30న మూడు రోజులపాటు జరగనున్న గ్రామ దేవత (ఉరీరడమ్మ తల్లి) ప్రాణ పున ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన గోడ పత్రికను విడుదల చేశారు. మంగళవారం ఉత్సవ నిర్వహణ భక్తమండలి..



బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి, అవధూత శికామణి శ్రీ దత్తగిరి మహారాజ్ చేతుల మీదుగా పత్రికను ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు జరిగే ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు.

## ముడుమాల్ పాఠశాలలో భారీగా నూతన విద్యార్థుల చేరిక

**- స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**



**కృష్ణ, జూన్16 (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివేందుకు 2026-2027 సంవత్సరానికి ఆరవ తరగతిలో మంగళవారం భారీ విద్యార్థులుసంఖ్యలో చేరారు. ముఖ్యంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల్ ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులు ఆరవ తరగతిలో చేరడం జరిగింది. అదే విధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురార్ దొడ్డి ప్రధానోపాధ్యాయులు ఈరన్నగౌడ్ సహోపాధ్యాయులు అజయ్ ఆరుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్చడం జరిగింది. నూతనంగా పాఠశాలలో చేరడానికి వచ్చిన విద్యార్థులను పాఠశాల విద్యార్థులు చప్పట్లతో స్వాగతం పలుకుతూ ఆహ్వా నించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి పుస్తకాలను, నోటుపుస్తకాలను అందజేసి విద్యార్థి జీవితంలో ఉన్నత పాఠశాలలో చదువు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కురుమయ్య, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్,మాధవి,రమేష్ తిమ్మప్ప,హేమ పాల్గొన్నారు.

## పస్పులలో ఘనంగా లింగమయ్య జాతర

**మక్తల్, జూన్ 16 (జనంసాక్షి) :**మండలంలోని పస్పుల గ్రామంలో మంగళవారం లింగమయ్య జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిష్ణ నది నుంచి తీసుకువచ్చిన జలాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న బావిలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం గ్రామంలోని



పోలమవ్వ ఆలయం వద్ద పూజలు చేపట్టి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి నర్సింహులు, ఉప సర్పంచ్ హోటల్ రవి, మాజీ సర్పంచ్ దత్తప్ప, వరారెడ్డి, వార్డు మెంబర్ చింతకాయల ఆంజనేయులు, శివ కుమార్, లింగప్ప, పస్పుల రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ABD లిక్కర్ ఫ్యాక్టరీ పై సమగ్ర విచారణ చేపట్టాలి

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



**పెబ్బేరు జూన్ 16 (జనంసాక్షి):**పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్‌ాదీన లిక్కర్ ఫ్యాక్టరీ, షేర్ పల్లి బ్రిడ్జిని పూర్తి చేయాలని, మంగళవారం మండల బిజెపి శాఖ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కలిసి పలు ప్రజా సమస్యలపై కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.. ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీలో కార్మికుల భద్రత మరియు శ్రమకు తగ్గ కార్మికుల వేతనాలు అందజేయాలని, పర్యావరణం జాగ్రత్తలు తీసుకోని కారణంగా లిక్కర్ ఫ్యాక్టరీ పరిసరాలో లిక్కర్ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాలతో దుర్వాసన అదేవిధంగా పంటలు దెబ్బ తినే పరిస్థితి ఉంది. అవసరానికి మించి కృష్ణ నీటిని హై స్పీడ్ మోటార్లతో నీటిని దుర్వినియోగం చేస్తున్నందున లిక్కర్ ఫ్యాక్టరీ పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి పెబ్బేర్ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతినాయుడు, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు నాగరాజా యాదవ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ పాల్గొని కలెక్టర్ గారికి విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా షేర్ పల్లి దగ్గర ఉన్న బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వర్షం వస్తే కొల్లాపూర్ పెబ్బేర్ ప్రధాన రహదారి లో వాహనాలు వెళ్లే పరిస్థితి లేనందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున తక్షణమే షేర్పల్లి బ్రిడ్జిని పూర్తి చేయాలని అదేవిధంగా చెలిమిళ్ళ యుపిఎస్ స్కూల్ అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ గారికి కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ పై అంశాలపై తగు విచారణ చేస్తానని అసంపూర్తిగా ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయిస్తానని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. అదేవిధంగా యుపిఎస్ చెలిమిళ్ళ స్కూల్ పూర్తిస్థాయిలో నిర్మిస్తామని వారన్నారు.

# పరిశుభ్రత పాటిద్దాం .. అతిసారా నివారిద్దాం


**తెలకపల్లి, జూన్ 16, (జనంసాక్షి):** అతిసారా వ్యాధి నివారించేందుకు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సురక్షితమైన తాగునీటిని సేవించాలని, మరుగు దొడ్లను వినియోగించాలని, పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాగించాలని వైద్య సిబ్బంది సూచించారు. స్టాప్ డయేరియా 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అతిసారా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పిల్లలకు తగినంత పోషకాహారం అందించాలని, రోటా, తట్టు టీకాలను వేయించాలని, విటమిన్ ఏ ద్రావణం తాగించాలని, అతిసారా బారిన పడ్డవారు ఓఆర్ఎస్ ద్రావణం సేవించాలని, 14 రోజులు జింక్ ట్యాబ్లెట్లు వాడాలని సూచించారు. రోజుకు 3 సార్లకు పైగా నీళ్లలాగా మలం వెళ్లడం, పొట్టలో తిమ్మిరి, నొప్పి, వికారం, వాంతులు, నోరు ఎండిపోవడం, చర్మం పొడిబారడం, అలసట, కళ్లు తిరగడం, మూత్రం తక్కువగా రావడం వంటి లక్షణాలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి,



అంగన్వాడీ టీచర్ చంద్రకళ, ఆశా కార్యకర్తలు ఎ.పుష్ప, భారతమ్మ, జి.పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలం విద్యుత్‌శాఖ ఇంచార్జి ఏఈగా కె.సురేష్ చారి బాధ్యతల అప్పగింత

**రేవల్లి, జూన్ 15 (జనంసాక్షి) :**
రేవల్లి మండలంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఏఈ శ్రీశైలం సెలవులో ఉన్న కారణంగా, ఆయన బాధ్యతలను మండలంలో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. సురేష్ చారికి తాత్కాలికంగా అప్పగించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.
ఈ మేరకు సురేష్ మంగళవారం నుండి రేవల్లి మండల పరిధిలోని విద్యుత్ శాఖ ఏఈ బాధ్యతలను స్వీకరించి విధులు నిర్వహిస్తారని వనపర్తి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ తిరుపతి రావు పేర్కొన్నారు.
సెలవులో ఉన్న శ్రీశైలం విధుల్లో చేరే వరకు మండలంలో విద్యుత్ సరఫరా, వినియోగదారుల సమస్యలు, నిర్వహణ పనులకు సంబంధించిన అన్ని బాధ్యతలను సురేష్ చారి చూసుకుంటారని తెలిపారు.



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF T.G LIMITED
OPERATION CIRCLE :: WANAPARTHY
*************

Office of the
Superintending Engineer,
Operation Circle, Wanaparthy.

Memo. No.SE/OP/WNP/DE(T&C)/JAO/ADM-IA/F.No. /D.No.381 /26,Dt: 15-06-26

Sub:- Estt – TGSPDCL – Op Circle Wanaparthy - E.S – Sri S.Srisailam (ID 107885 AE/Op/Revally – Proceeding on HPL - Sri. K.Suresh (ID No 108458 SBE/Op/Revally appointed to look after to the post of AE/Op/Revally – Orde – Issued.

Ref:- Leave application of Sri S.Srisailam (ID 1078853) AE/Op/Revally.

&&&

Consequent upon Sri S.Srisailam (ID 1078853) AE/Op/Revally proceeding on HPL f 16 days i.e. from 15.06.2026 to 30.06.2026 on medical grounds Sri. K.Suresh (ID No 108458 SBE/Op/Revally is hereby appointed to look after the post of AE/Op/ Revally w.e.f 15.06.20 FN.

2) Sri K.Suresh (ID No 1084583) SBE/Op/Revally is directed to take over the charge

# ప్రాథమిక విద్యే భవిష్యత్తుకు పునాది

**- బూర్గుపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం**



**జడ్చర్ల, జూన్ 16 (జనంసాక్షి):** జడ్చర్ల మండలంలోని బూర్గుపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కె.మంజులాదేవి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు అక్షరాభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. వారి విద్యాభ్యాసం విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. విద్యకు పునాది ప్రాథమిక పాఠశాల నుంచే మొదలవుతుందని, చిన్నారుల భవిష్యత్తు బాగుండాలంటే ప్రాథమిక విద్యకు బలమైన పునాది అవసరమని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శంకర్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, రాధాకృష్ణ, బొల్ల శంకర్, చెన్నయ్య, అకాడమిక్ మానిటరింగ్ అండ్ పేరెంట్ కమిటీ చైర్మన్ రామచంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బీచుపల్లి



**కొత్తకోట, జూన్ 16, (జనంసాక్షి):** కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీచుపల్లి నియామకమయ్యారు. సోమవారం జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శివసేన రెడ్డిల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందిస్తూ పార్టీని తిరుగులేని శక్తిగా ఎదగడానికి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గారి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ బోయేజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను - రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు రెవెన్యూ కలెక్టర్ వినోద్ కుమార్



**శ్రీరంగాపూర్, జూన్ 16 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా ఆదనపు రెవిన్యూ కలెక్టర్ వినోద్ కుమార్ మరియు తాసిల్దార్ వరలక్ష్మి కలిసి వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీచేసి కేంద్ర నిర్వాహకులను వర్షాకాల ప్రభావం వల్ల ఏక్కడ కూడా రైతులకు ఇబ్బందులకు కలిగించవద్దని వరికొనుగోలు కేంద్ర నిర్వహణకు ఆదేశించారు. మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీ వారాహి రైస్ మిల్లు తనిఖీ చేసి రైస్ మిల్లులకు వచ్చిన లారీలను అన్లోడింగ్ విషయంలో ఎప్పటికప్పుడు అన్లోడింగ్ చేసి వాహనాలను త్వరితగతిన మళ్ళీ కేంద్రాలకు పంపించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లు యజమానులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వరలక్ష్మి, మండల ఆర్ ఐ మూర్తి, జిపిఓ, తదితరుని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అంగన్వాడి ఉపాధ్యాయులు



**వీపనగండ్ల, జూన్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ బదులను అంగన్వాడి పాఠశాలకు అనుసంధానం చేయాలని అంగన్వాడి ఉపాధ్యాయులు మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయుల మండల అధ్యక్షురాలు సుగుణ భాయ్ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలకు అనుసంధానం చేయాలని విద్యాబోధన రెండు కేంద్రాలకు ఒకే విధంగా ఉంటుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పారిజాత, మాధవి, పలుస లక్ష్మి,రాధా కృష్ణమ్మ,మహేశ్వరి,ఆయాలు కృష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకం

**- ఎంపీడీవో : ఈసం కృష్ణయ్య**



**వెల్దండ, జూన్ 17 (జనంసాక్షి):** మండలంలోని గ్రామాల అభివృద్ధి లో వార్డు సభ్యులు కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య అన్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులకు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఐదు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలైన పారిశుద్యం, పన్నుల వసూలు, వీధి దీపాలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు, త్రాగునీరు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.
గ్రామాలకు సంబంధించిన తీర్మానాలలో జాప్యం లేకుండా సమిష్టిగా నిర్ణయాన్ని తీసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్క వార్డు సభ్యుడు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని తమ యొక్క గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ ఈశ్వర్ జీ, మండల స్థాయి అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి



మల్దకల్, జూన్16 (జనంసాక్షి): ఎల్కూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలోని ఉన్న రైతులు సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించి తిరిగి పొందవచ్చని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎల్కూరుశాఖ మేనేజర్ మధుమోహన్ రెడ్డి తెలిపారు. తమ బ్యాంకు పరిధిలో రైతులకు ఎప్పటికప్పుడు రుణాలు రెన్యూవల్ చేయడం జరుగుతుందని,అలాగే కొత్త రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 18.. 65 వయసు వారు సంవత్సరానికి 3 వేలు చెల్లిస్తే 60 లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. అలాగే పిఎం జేజే వై,పిఎం ఎస్ బి వై పథకాలలో సంవత్సరానికి రూ.456 చెల్లిస్తే నాలుగు లక్షల బీమా ఉంటుందని తెలిపారు. రైతులు ఆర్థిక లావాదేవిల్లో ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది సాయి మహేష్,రాములు రైతులు,కష్టమర్లకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు.

## పెద్దపల్లి బడి బాటలో అక్షరాభ్యాసం



మల్దకల్, జూన్16 (జనంసాక్షి): మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం లోని మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అక్షరాభ్యాసం చేయించి,పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.అంతకుముందు సరస్వతి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా అడ్మిషన్ అయిన విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా మెరుగైన విద్యను అందించే ఉద్దేశంతో ఉచిత పుస్తకాలు, మధ్యాహ్నం నాణ్యమైన భోజనం, స్కూల్ యూనిఫాం అందజేయడం జరుగుతుందని, గ్రామంలో ప్రతి ఒక బిడ్డ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శిరీష, జయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ప్రశాంతి, స్కూల్ చైర్మన్ సువర్ణ,తదితరులు ఉన్నారు

## పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



సదాశివపేట, జూన్16 (జనంసాక్షి): మెలిగిరి పేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా చేరిన చిన్నారులకు గ్రామ సర్పంచ్ షాబుద్దీన్, ఉప సర్పంచ్ యాదయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులతో పలకలపై అక్షరాలు దిద్దించారు.అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ చిన్నారులకు పుస్తకాలు, నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ షాబోద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా అందుతుందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పి.జి.మల్లేశం, ఎం. సంజీవ్ రెడ్డి,గ్రామస్తులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇళ్లలో దొంగతనం



**- తులం బంగారం అపహరణ**

**- బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

రేవల్లి, జూన్ 15 (జనంసాక్షి): గోపాల్‌పేట మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో సోమవారం రాత్రి దొంగలు పడ్డ ఘటన చోటుచేసుకుంది . తాడిపర్తి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా భాను అనే వృద్ధురాలు వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లగా, ఆమె తాళం వేసిన ఇల్లే లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం ఉదయం ఆమె తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని ఒక తులం బంగారం దొంగిలించబడినట్లు బాధితురాలు గుర్తించారు. అదే రాత్రి గ్రామానికి చెందిన మహమ్మద్ సత్తార్, కందుల చంద్రయ్యల ఇళ్ల తాళాలు కూడా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితురాలు గోపాల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్‌పేటఎస్సై డి. శశిధర్ తెలిపారు.

## జహీరాబాద్ - బీదర్ రోడ్డు పై ప్రమాదకర గుంతల పూడ్చివేత





న్యాల్‌కల్, జూన్ 16, (జనంసాక్షి) : జహీరాబాద్ - బీదర్ రోడ్డు, న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్, మిర్జాపూర్ (బి) గ్రామాల శివారులోని ప్రధాన రోడ్డుపై పెను ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. ప్రమాదకర ప్రదేశం వద్ద ఈ నెల15న రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన విషయం తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసింది. భారీ కంటైనర్ ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్నారని సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళవారం ఉదయం రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రమాదకర గుంతలను తన వంతుగా మరమ్మత్తులు చేపట్టేందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి చొరవతో స్థానిక కార్యకర్తలు ప్రమాదకర గుంతల్లో కంకర వేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్, తదితరులు ప్రమాదకర గుంతలను పరిశీలించి స్థానికుల చొరవతో మరమ్మతులు చేయించారు.

## హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ వాటర్ ఉత్సవాలు



వీపనగండ్ల, జూన్ 17 (జనంసాక్షి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ నీరు ఉత్సవాలను వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద పైపులకు రక్ష కట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, తాగునీటి వనరులను పరిరక్షించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలకు నిరంతరం తాగునీటి సరఫరా అందిస్తున్న రాజన్ గౌడ్,శేఖర్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ విశ్వనాథం, గ్రామ కార్యదర్శి కర్ణాకర్, ఉపసర్పంచ్ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రయ్య, బక్కయ్య, గ్రామ రైతులు, మహిళలు,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

**- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి : ఎడమ శ్రీను యాదవ్**



అచ్చంపేట జూన్ 16 జనం సాక్షి / అచ్చంపేట పట్టణంలో అధునాతన సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నల్లమల అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లు అని,ఈ ప్రాంతం నుండి ఎంతో మంది జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అధునాతన స్టేడియం,మౌలిక వసతులు లేక నల్లమల క్రీడాకారులు వెనుకబడి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అధునాతన వసతులతో సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేసి క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.నాగర్ కర్నూల్ నూతన జిల్లాగా ఏర్పడి ఏండ్లు గడుస్తున్న నేటి వరకు క్రీడాకారులకు కనీసం క్రీడ మైదానం ఏర్పాటు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. సింథటిక్ ట్రాక్ పై సాధన చేయడం కొరకు క్రీడాకారులు వేరే జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు తక్షణమే ఈ విషయంపై స్పందించి అధునాతన సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ...

**- చదువు చెప్పాల్సిన వారే గైర్హాజరు.. డీఈవో సిరియస్**



పెబ్బేరు జూన్ 17 (జనంసాక్షి): వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రామీ)లో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో యాదయ్య విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, బాధ్యతల ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమైన రెండో రోజే జిల్లాలో 99 మంది ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే విధులకు హాజరు కాకపోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. "చదువు సమాజాన్ని మార్చే శక్తి. అలాంటి విద్యను అందించే గురువులు తమ బాధ్యతలను విస్మరిస్తే విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్య పట్ల ఆసక్తి దెబ్బతింటుంది. ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను గుర్తించి సమయపాలనతో విధులకు హాజరై విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి" అని డీఈవో సూచించారు. అనంతరం మాట్లాడిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలు కల్పించ చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, ఎంఈవో జయరాములు, స్థానిక కౌన్సిలర్ సౌజన్య, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ

# అడ్వాన్స్ టెక్నాలజీ ప్రవేశలకు దరఖాస్తులకు ఆహ్వానం



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఉపాధి శిక్షణ శాఖ. తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ హైదరాబాద్ వారు 2026 27 విద్య సంవత్సరానికి ప్రభుత్వ ITI/అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మెదక్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ మెదక్ జిల్లా కన్వీనర్ శ్రీ గుమ్మకొండ శ్రీనివాసులు ఒక్క ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు సంబంధిత ట్రేడ్ అర్హతల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని ,ప్రవేశాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయిని అన్నారు.అభ్యర్థుల అధికారిక వెబ్సైట్ iti.telangana. gov.in ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకుని దరఖాస్తు సమర్పించాలని సూచించారు. తేదీ 01/08/ 2026 నాటికి 14 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ప్రవేశాలకు అర్హులు, అభ్యర్థులు RS.100 దరఖాస్తు మరియు వెరిఫికేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది చెప్పారు. ఆన్ లైన్ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్పష్టంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నమోదు మొబైల్ నెంబర్‌కు ఎస్ ఎం ఎస్ ద్వారా సమాచారం అందజేయపడుతుందని పేర్కొన్నారు, ఒకే దరఖాస్తు ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు మరియు కళాశాలలకు ఆప్షన్లు ఇవ్వాలని సూచించారు, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడి మరియు ఆధార్ నెంబర్ తప్పనిసరి అని, సీటు కేటాయింపైన తర్వాత కోర్సు పూర్తి వరకు మొబైల్ నెంబర్ మార్చరాదని హెచ్చరించారు ,బోనఫైడ్, స్థానిక ,కులం, దివ్యాంగ (BOCW) సర్టిఫికెట్లు తెలంగాణ ప్రభుత్వం లేదా అధికృత సంస్థల చేజారీ చేయబడినవే సమర్పించాలని తెలిపారు. ముఖ్య తేదీలు ఐటిఐ/ ఎటిసి ప్రవేశాల తేదీ 30/2026 వరకు పొడిగించడం జరిగిందని అర్హులైన విద్యార్థులు అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

# విద్యార్థులు చదువుతోనే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చు

**- నాయకులు ఆగారం ప్రకాష్**



**ఖిల్లా ఘనపురం, 16, జూన్, (జనంసాక్షి):** మండల కేంద్రంలోనీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం మండల విద్యాధికారి జయశంకర్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది. పాఠశాలల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఏవైనా ఉన్న తమ దృష్టికి తెస్తే ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు టీ. సాయి చరణ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయశంకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాస్, ఉపాధ్యాయులు, గ్రామ 5వ వార్డు సభ్యులు చిట్యాల లింగస్వామి, నాగేష్, యాదగిరి, ఎం.డి. ముజాహిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి




**అల్లాదుర్గం, జూన్ 16 (జనంసాక్షి):** బడి ఈడు పిల్లలను పాఠశాల లో చేర్పించాలని పిఎం శ్రీ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ ఉపాధ్యాయులు కోరారు. అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో పలు వీధుల్లో మంగళవారం పీఎంశ్రీ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యాబోధనపై రూపొందించిన కరపత్రాలను తల్లిదండ్రులకు అందజేసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోకే పంపాలని కోరారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,నాణ్యమైన బోధన, విశాలమైన తరగతి గదులు గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలతో పాటు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరప్ప ,ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,పంచాయతీ సెక్రటరీ స్వరూప ,వార్డు సభ్యులు, సంజీవులు. ఉపాధ్యాయులు ,జనార్ధన్ , సాగర్ , సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, గడువులోపు పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**





**వనపర్తి బ్యూరో జూన్ 16 (జనంసాక్షి):** వనపర్తి మండలంలోని నాగమ్మ తండా గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాల పనులను పరిశీలించి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఏఈ (పీఆర్) అధికారికి సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ నర్సరీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. మొక్కల సంరక్షణ, వాటి పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, ఏఈ (పీఆర్) తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కూడా హాజరయ్యారు.

# జమ్ములమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి

- గ్రామ దేవతలు పట్టణ ప్రజలకు రక్షణ కవచాలు.
- జమ్ములమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా.
- మృగశిర కార్తీ సందర్భంగా జమ్ములమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి



**వనపర్తి రూరల్, జూన్ 16, (జనంసాక్షి):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృగశిర కార్తీ సందర్భంగా 23వ వార్డులో మంగళ వారం జమ్ములమ్మ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... గతములో దేవాలయ నిర్మాణాన్నికి 5లక్షల రూపాయలు కేటాయించి అభివృద్ధికి కృషి చేశామన్నారు. భవిష్యత్తులో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేస్తామని అన్నారు. పట్టణ ప్రజలు జమ్ములమ్మ దేవత ఆశీషులతో పాడిపంటలతో సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డికి నాయకులు మెకానిక్ శ్రీను, ఉంగ్లం. తిరుమల్, నందిమల్ల శారదా అశోక్ ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి గారి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, శ్రీనివాసాపూర్ నరసింహ, వీర సాగర్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, పెద్దముక్కల రవి, ఇమ్రాన్, మునికుమార్, చెన్నారెడ్డి, సబ్బిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంట్ల శ్రీను, గౌనికాడి యాదయ్య, తోట శ్రీను, కుమ్మరి రామస్వామి తదితరులు ఉన్నారు.

# వనపర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

**- పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 70 శాతం ఉత్తీర్ణత!**




**వనపర్తి టౌన్ జూన్ 16 (జనంసాక్షి):** వనపర్తి నందిహిల్స్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 2025-26 అకడమిక్ సంవత్సరం ఫలితాలలో విద్యార్థినులు అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించారు. పాలమూరు విశ్వ విద్యాలయం పరిధిలో ఈ కళాశాల ఓవరాల్ పాస్ శాతం 70 శాతం నమోదైంది. ఇక టాపర్ల విషయానికి వస్తే, బీజెడ్సీ ఇంగ్లీష్ మీడియంకు చెందిన తహనియత్ కౌసర్ 9.76 ఎస్‌జిపిఎతో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే, బీఏ విద్యార్థినులైన సమ్రీన్ బేగం మరియు ఏ. పూజిత 9.44 ఎస్‌జిపిఎతో సంయుక్తంగా రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. అదేవిధంగా, ఎంపీసీఎస్ విభాగానికి చెందిన జెనాబ్, కె. కీర్తన మరియు ఫర్జానా బేగం 9.40 ఎస్‌జిపిఎతో మూడో స్థానంలో నిలిచి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య , వైస్ ప్రిన్సిపల్ ఈ. రామరాజు యాదవ్ , అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. దామోదర్ రెడ్డి ,అధ్యాపక అధపకేతర సిభంధీ ఉత్తీర్ణులైన అందరి విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

# సంపర్క్ అభియాన్ లో అదిత్య పరాశ్రీనీ కలిసిన నామాజీ



**నారాయణపేట జూన్ 16(జనంసాక్షి);** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలన కు 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణసంఘ,సంపర్క్ అభియాన్ రాష్ట్ర సభ్యులు సీనియర్ నాయకులు నాగురావు నామాజి సమాజంలో గల ప్రతిష్ఠిత వ్యక్తులతో సంపర్క్ కార్యక్ర మంలో భాగంగా మంగళ వారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ అంబత్రయ క్షేత్రం ఆదిత్య పర శ్రీ స్వామీజీనీ కలిశారు. ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయం లో నెలరోజుల పాటు అరెస్ట్ నింగి రెడ్డి , శేషాప్ప, భీంశప్ప, రమేష్ గార్లతో ఆప్యాయంగా కలిసి దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమ లతో అన్ని రాష్ట్రాలను సమానముగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదం తో దేశాన్నీ ముందుకు తీసుకె ళుతున్న వారి పరిపాలన గూర్చి, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివారించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ ,బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ,జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కృష్ణ,జిల్లా మీడియా కన్వీనర్ కిరణ్ థగే,జిల్లాఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండను గోపాల్ , మాజీ ఎంపిటిసి ఆశపన్న ,మండల ప్రధాన కార్యదర్శులు రణవీర్, తార కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంవిఐఎస్.కే.మున్నీ

నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 16(జనంసాక్షి): నారాయణపేట జిల్లాకు నూతనంగా నియమితులైన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కే. మున్నీ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి.ఐ ఎస్.కే. మున్నీకి అభినందనలు తెలియ జేశారు. జిల్లాలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ప్రజల్లో రవాణా నిబంధనలపై అవ గాహన కల్పించడం వంటి అంశాల్లో రవాణా శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాలను తగ్గిం చేందుకు అవసరమైన చర్యలను అన్ని శాఖలు సమిష్టిగా చేపట్టాలని, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంవిఐ సాయి తేజ రెడ్డి,ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్ పాల్గొన్నారు.



# శివాజీ విగ్రహం, స్మృతివనం నిర్మాణ పనులను పరిశీలించిన ప్రముఖ శిల్పి యోగి నింబాల్కర్

నారాయణపేట, జూన్ 16 (జనంసాక్షి): నారాయణపేట పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబడు తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం, స్మృతివనం నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రముఖ శిల్పి, ఛత్రపతి శివాజీ మహారాజ్ మాతృమూర్తి రాజమాత జిజాబాయి వంశ స్థులు యోగి నింబాల్కర్ నారాయణపేటకు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఛత్ర పతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనం తరం నారాయణపేటలో ఏర్పాటు చేయ బడుతున్న విగ్రహస్థలాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అలా గే స్మృతివనం నిర్మాణం, పరిసరాల అభివృద్ధి, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు, విగ్రహ స్థాపనకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై కమి టీ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యోగినింబాల్కర్ మాట్లా డుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నారాయణపేట లో ఏర్పాటు కావడం ఎంతో ఆనందకర మైన విషయమని పేర్కొన్నారు. సుమారు 17 అడుగుల ఎత్తైన గుర్రంపై ఆసీనుడై ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నారా యణపేట పట్టణానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడమే కాకుండా, భావితరాలకు స్ఫూర్తినిచ్చే చారిత్రక చిహ్నంగా నిలుస్తుందని అన్నారు.విగ్రహ నిర్మాణం, స్మృతివనం అభి వృద్ధి, పరిసరాల సుందరీకరణ సందర్శకు లకు మెరుగైన అనుభూతిని కలిగించే విధంగా చేపట్టాల్సి న పలు అంశాలపై విలువైన సూచనలు, సలహాలు అందించారు. విగ్రహ నిర్మాణం అత్యున్నత ప్రమాణాల తో, శాశ్వతంగా నిలిచే విధంగా చేపట్టాలని సూచిస్తూ, ఈ మహత్తర కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు జి. కుర్మన్న , యోజన సంఘ అధ్యక్షులుయు. మహేష్ , ప్రధాన కార్యదర్శి శ్రీపాద కులకర్ణి , వెంకటేష్ గౌడ్, పల్లా రఘు, మహదేవ్, నవీన్, జితు పటేల్, ఆవిరి వీరేశ్ (అప్పి), మనీ మోదీ గ, గోపీ కృష్ణ , వెంకటేష్, మల్లి కార్జున్ తదితర కమిటీ సభ్యులు, శివాజీ అభిమాను లు పాల్గొన్నారు. నారాయణపేటలో నిర్మించబడు తున్న ఈ విగ్రహం, స్మృతివనం పట్టణ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచి, ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వం, దేశభక్తి, ధర్మరక్షణ సందేశాలను భావితరాలకు చాటి చెప్పే స్ఫూర్తి కేంద్రంగా మారాలని కార్యక్ర మంలో పాల్గొన్నవారు ఆకాంక్షించారు.



# ఎరువులను అధిక ధరలకువిక్రయిస్తే చర్యలు తప్పవు

**- ఏడిఏ రమాదేవి**

జోగిపేట్, జూన్ 16 (జనంసాక్షి): ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జోగిపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి అన్నారు. మంగళవారం జోగిపేట ఎరువులడీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వానాకాలానికి అవసర మైన విత్తనాలు, ఎరువులు, పురుగుమం దులు ప్రభుత్వ, ప్రైవేట్ విక్రయ కేంద్రాల్లో తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.డి.ఏ.పీ. ఎరువుల విషయంలో రైతులు ఒకే కంపెనీ ఉత్పత్తిపై ఆధారపడ వద్దని సూచించారు. యూరియా లేదా ఇ తర ఎరువులను గరిష్ఠ చిల్లర ధర (ఎం ర్ పి ) కంటే అధిక ధరలకు విక్రయించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు అంది నా లేదా తనిఖీల్లో గుర్తించినా సంబంధిత డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. యూరియా ఎ రువులను రైతులు యూరియా యాప్ ద్వా రా ముందస్తుగా బుక్ చేసుకుని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.

అలాగే డి.ఏ.పీ. యూరియా కు శాతం ప్రత్యామ్నాయంగా నానో డి.ఏ.పీ., నానో యూరియా, ఎరువులను అన్ని పంటలలో వినియోగించి సమ తుల్య శాతం పోషక నిర్వహణ పాటించాలని రై తులకు విజ్ఞప్తి , చేశారు. రైతులు ఎరువుల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఎక్కడైనా అధిక ప్రారంభ ధరలకు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే వ్య వసాయ అధికారులకు సమాచారం అందించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీహరి సూచించారు.



# అంగన్వాడీ నుండి 1 వ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షర అబ్యాసం

చిన్న శంకరంపేట్ జూన్ 16(జనంసాక్షి): ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మా ప్రాథమిక పాఠశాల గజగట్లపల్లి నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించాము. అంగన్వాడీ పాఠశాల నుండి 1 వ తరగతి లో మా పాఠశాలలో చేర్చుకున్న 12 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించాము. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందారు నాగభూషణం, పాఠశాల హెడ్ మాస్టర్ , వి గాలయ్య, ఉపాధ్యాయులు కె. రమేష్, యమ్ కవిత, అంగన్వాడీ టీచర్స్ వసంత, స్వప్న, పాఠశాల చైర్మన్ తుమ్మల రాణి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సంతోష్ పాల్గొన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం కన్నుల పండుగలాగా దిగ్విజయంగా జరిగింది.



# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శ్రీకారం

మల్దకల్, జూన్ 16(జనంసాక్షి): మండల పరిధిలోని పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టే ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పలకలు,పెన్సిల్లు అందజేసి వారి విద్యాభ్యాసం విజయవంతం కావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ ,ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపా ధ్యాయులు చక్రధర్, నాగరాజు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు ధర్మవతమ్మ,సుమలత తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా నుండి నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలి

**- తల్పునూర్ గ్రామస్తుల రిలే నిరాహార దీక్ష**

రేవల్లి, జూన్ 15 (జనంసాక్షి): వనపర్తి జిల్లాలోని తల్పునూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు, గ్రామ స్తులు మాట్లాడుతూ తల్పునూర్ గ్రామం భౌగోళికంగా, పరిపాలనాపరంగా నాగర్ కర్నూల్ జిల్లాకు దగ్గరగా కేవలం 13 కి. మీ దూరంలో ఉందని తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రానికి దూరంగా ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యం, విద్య, ఇతర సౌకర్యాల కోసం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేస్తే గ్రామ అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని, ప్రజలకు పాలన సులభతరమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గ్రామస్తుల డిమాండ్ సహేతుకమైనదని, ప్రభుత్వం వెంటనే స్పందించి తల్పునూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని కోరారు. డిమాండ్ నెరవేరే వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.




# ఘనంగా సర్పంచ్ వివాహ వేడుకలు



వెల్దండ, జూన్ 16 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ స్వగృహంలో మంగళవారం పెళ్లి వేడుకలను పురస్కరించుకుని వార్డు సభ్యుల సమక్షంలో శాలువా కప్పి, కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి గిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రషీద్, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, పసునోజు వాణి పురుషోత్తం, ముదికొండ కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, జంగిలి సునీత ఆనంద్,రేవల్లి మానస రాజు, ఎస్. శేఖర్, జి. రాఘవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం తో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

శ్రీరంగాపూర్, జూన్ 16 (జనంసాక్షి): శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ మరియు నోట్ బుక్కులు ఇచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత మరియు వార్డు మెంబర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి, తో పాటు ఉపాధ్యాయ బృందం, మరియు అంగన్వాడీ కార్యకర్తలు మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



## తల్లిదండ్రులు లారా

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**శివ్వంపేట జూన్ 16 (జనంసాక్షి):** తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి బుచ్యానాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని దంతాన్ పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించినారు. ఈ తర్వాత ఒకటవ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందాలని, అలాగే తల్లి దండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపవద్దని, పిల్లలను ప్రైవేట్ పాఠశాలలలో చేర్పించవద్దని ఆ అధిక ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఏ ఏపీసీ చైర్మన్ మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ బడికి పంపిస్తే వారి బంగారు భవిష్యత్తు కు పునాదులు పడతాయాన్నారు.

## బొంతపల్లి ఆలయ ఈఓగా రామ బ్రహ్మచారి బాధ్యతల స్వీకరణ



**గుమ్మడిదల, జూన్ 16(జనంసాక్షి) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బొంతపల్లి శ్రీ భద్రకాళీ వీరభద్ర స్వామి దేవాలయ నూతన కార్యనిర్వాహణ అధికారిగా రామ బ్రహ్మచారి మంగళవారం బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఈఓగా పనిచేసిన శశిధర్ చంపాపేట్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన సేవలను ఆలయ సిబ్బంది, భక్తులు కొనియాడారు. నూతన ఈఓ రామ బ్రహ్మచారి ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తానని తెలిపారు. ఆలయ నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు నూతన ఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

## చోరీ కేసులో మరో నిందితుడు రవి అరెస్ట్



**న్యాల్‌కల్, జూన్ 16, (జనంసాక్షి) :** న్యాల్‌కల్ మండలం, గణేష్ పూర్ గ్రామంలోని వ్యవసాయ పొలంలో ఓ మహిళ పనిచేస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని దుండగులు గత నెల మే12న చోరీకి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై.. చోరీకి పాల్పడ్డ ఇద్దరి నిందితుల్లో ఒకరు (అశోక్)ను ఇటీవలే అరెస్టు చేసి జైలు పంపగా.. తాజాగా మంగళవారం ఉదయం మరో నిందితుడు రవి (32)ని అదుపులో తీసుకొని అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి గంగువార్ ప్రధాన కూడలి వద్ద నిందితుడి వాహనాన్ని, నిందితున్ని అదుపులో తీసుకొని విచారించగా.. గణేష్ పూర్ గ్రామంలోని వ్యవసాయ పొలంలో ఓ మహిళ మెడలోంచి బంగారాన్ని దొంగిలించానని నేరాన్ని ఒప్పుకున్నాడని ఎస్సై తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు ఎస్సై సుజిత్ తెలిపారు.

## మండలంలో 2,315 యూరియా బస్తాలు స్టాక్ ఉంది

- ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- యాప్ ద్వారా సులభంగా యూరియా తీసుకోవచ్చు
- మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్

**చిన్నశంకరంపేట, జూన్ 16(జనంసాక్షి):**
చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లి, ఖాజాపూర్, లో 2315 బస్తాల యూరియా స్టాక్ ఉందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్ మంగళవారం తెలిపారు. రామలింగేశ్వర ఫర్టిలైజర్ లో 1433 యూరియా బస్తాలు, మహాలక్ష్మి ఫర్టిలైజర్ లో 222 బస్తాలు, సిద్ధిరాం సీడ్ లో 60 బస్తాల యూరియా ఉందని తెలిపారు. 20వ తేదీ వరకు గవ్వలపల్లికి యూరియా వస్తుందని ఈలోపు ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పెండింగ్లో ఉన్న ఫార్మా రిజిస్ట్రేషన్ రైతులు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే యాప్ ద్వారా యూరియా బస్తాలను సులభంగా పొందవచ్చని రైతులను కోరారు.
ఈ అవకాశం రైతులు వినియోగించుకొని యూరియా సంచులు తీసుకోవాలని పేర్కొన్నారు.

# వెల్దండలో బస్సులు ఆగేలా చూడాలి




**వెల్దండ, జూన్ 16 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని బస్ స్టాప్ దగ్గర శ్రీశైలం, అచ్చంపేట, మద్దిమడుగు కు బయలుదేరే బస్సులు ఆపడం లేదని వెల్దండ మండల కేంద్రానికి చెందిన అరుణ్ కుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఫోన్ ద్వారా విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సులు నిలిపేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు నేరుగా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పిస్తున్న వే2 న్యూస్ డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి బీటీ రహదారులు, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి మొత్తం 235 కాల్స్ రాగా, అందులో 62 మంది ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యలపై వివరణ ఇవ్వడంతో పాటు పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. కాల్ ద్వారా సంప్రదించలేకపోయిన ప్రజలు నేరుగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రైవేట్ స్కూల్స్‌లో యూనిఫామ్స్, బుక్స్ ధరలు తగ్గించాలి



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15, (జనంసాక్షి):** జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్స్ బుక్స్ అమ్మకం ధరలపై ఫీజులపై సమగ్ర విచారణ చెయ్యాలని మెదక్ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు బుక్స్ యూనిఫార్స్ బిల్లులలో అత్యధికంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు ఎల్కేజీకి 4,000వేల నుండి 6000వేల వరకు టెన్త్ క్లాస్ చదివే వారి నుండి 16వేల నుండి 20వేల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ స్కూల్లో చదివే పేద విద్యార్థులకు ఫీజుల భారం అత్యధికంగా వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని జిల్లాలోని ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్ తో సహా ఇతర రకాల బుక్స్ యూనిఫామ్ పేరుతో వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్ యూనిఫామ్ నోట్ బుక్స్ అమ్మకాలు ఫీజుల వసూళ్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం కే మల్లేశం జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ నాయకులు దుర్గ అజయ్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం

- పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా హెల్త్ క్యాంప్
- ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 16 (జనంసాక్షి):** పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఆక్సిస్ బ్యాంక్ సహకారంతో యశోద హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యులు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరిపడా విశ్రాంతి తీసుకోవడం వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి, కుటుంబ బాధ్యతల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కోవాలని, అవసరమైతే సహచరులు, కుటుంబ సభ్యులు లేదా



ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పంచుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటేనే కుటుంబంతో పాటు శాఖకు కూడా మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు, యశోద హాస్పిటల్ వైద్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డీసీఓ పాయింట్ ను చేర్యాలలోనే కొనసాగించాలి

**- మంత్రి అడ్లూరి లక్ష్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు**

**- మంత్రి స్పందించి ఫోన్‌లో అధికారులకు ఆదేశం**



**చేర్యాల, జూన్ 16 (జనంసాక్షి) :** చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో గత 15 సంవత్సరాలుగా జిల్లా కోఆర్డినేటర్ కార్యాలయం ఉండగా ఈ కార్యాలయాన్ని ఇటీవల జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గం రామక్కపేట మండలానికి తరలించారని చేర్యాల గురుకుల పాఠశాలలోనే కొనసాగించాలని కోరుతూ మంగళవారం చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంక్షేమ శాఖ మంత్రి అడ్దూరి లక్ష్మన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగి వెనుకబడిన ప్రాంతం చేర్యాల పట్టణంలోని గురుకుల విద్యాలయంలో ఉన్న డిసిఓ కేంద్రాన్ని తరలించడం బాధాకరమన్నారు. చేర్యాల ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే రెగ్యులర్ ప్రిన్సిపల్ ని నియమించి,డీసీఓ కార్యాలయాన్ని చేర్యాలలోనే కొనసాగించాలని పేర్కొన్నారు. వెంటనే మంత్రి స్పందిస్తూ ఉన్నతాధికారులకు ఫోన్ చేర్యాల లోనే కొనసాగించాలని ఆదేశించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుమాగం రెడ్డి యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనాని బాబు పేరెంట్స్ కమిటీ రాష్ట్ర చైర్మన్ బుడ్డి బిక్షపతి టౌన్ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## ప్రవేటు పాఠశాలలో ఫిజులను తగ్గించాలి



**మెదక్, జూన్ 16 (జనంసాక్షి)** మంగళవారం రోజున మెదక్ పట్టణములోని తెలంగాణ భవన్‌లో మెదక్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల లేమి వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు.మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు విద్య క్రమంగా దూరమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైవేటు విద్యాసంస్థల కార్యక్రమాలకు హాజరవడం ద్వారా ప్రైవేటు శక్తులకు ప్రోత్సాహం ఇస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని విమర్శించారు.రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తగ్గించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో కేవలం కొద్ది పాఠశాలలకే పరిమితం చేసే ప్రయత్నాలను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని, అయితే ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసి రెండు లేదా మూడు మండలాలకు ఒకే పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ, పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగడం విద్యార్థుల హక్కు అని, ప్రభుత్వం ముందుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియపై పునరాలోచన చేసి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తేజ, వంశీ, శివదత్త, హర్షద్.తదితరులు పాల్గొన్నారు

## ఉపసర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడిగా బంగారిగల్ల కిరణ్



**చేర్యాల, జూన్ 16 (జనంసాక్షి) :** చేర్యాల మండల ఉపసర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడిగా బంగారిగల్ల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. దీనికి సంబంధించి ఆ తీర్మాన పత్రాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయనకు మంగళవారం చేర్యాలలో అందచేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలోనే చిన్న వయస్కుడిగా కిరణ్ ఫోరం అధ్యక్షుడు అవడం అభినందనీయమని, ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలని సూచించాడు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న 16 గ్రామాల ఉప సర్పంచ్‌లకు ఎపుడు రుణపడి ఉంటానన్నారు. అదేవిధంగా మా ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా ఈ బాధ్యతను తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పల్లా శాలువాతో సన్మానించారు

ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీ అధ్యక్షుడిగా బంగారిగాల్ల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా బైకని కమలాకర్, ఉపాధ్యక్షులుగా మాచర్ల మోహన్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా జంగ సురేందర్, కార్యవర్గ సభ్యులు మంతపురి భూమయ్య గౌడ్, మేర్గోజు నవీన్ కుమార్, ఆవుల సందీప్ కుమార్, పోలోజు రాజా బాబులు ఎన్నికయ్యారు.

## కన్నుల పండుగగా శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15, (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని అయ్యప్ప ఆలయం రజతోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం రోజున శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం కన్నుల పండువగా జరిపారు.వేద పండితులు మంత్రోచ్ఛరణాలు పఠించగా, ఆలయ పూజారి అశోక్ దంపతులు కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్ర హవనము, సౌందర్యలహరి పారాయణం హోమం నిర్వహించారు. చుంచనకోటకు చెందిన నారసింహ గురుస్థానం నిర్వహించిన భువనేశ్వరి చక్రి భజన ఆకట్టుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ సేవకుడు వైద్య రాజు, వేద పండితులు వైద్య శ్రీనివాస్, వైద్య మణికంఠ, నాగరాజు శర్మ, ఆదిత్య వర్ధన్ శర్మ, ఆలయ బాధ్యులు పాల్గొన్నారు.

## చాకచక్యంగా శిశువిక్రయ కేసులు చేదించిన పోలీసులు



**వెల్దుర్తి జూన్ 16 (జనంసాక్షి):** వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో జరిగిన మగ శిశు విక్రయ కేసును వెల్దుర్తి పోలీసులు చాకచక్యంగా చేదించడం జరిగింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కానుకుంటలో శిశువును విక్రయించినట్లు వారు గుర్తించారు శిశువును తీసుకెళ్లిన వ్యక్తులు స్వచ్ఛందంగా పోలీసుల కు అప్పగించారు శిశువును స్వాధీనం చేసుకున్న అధికారులు సఖి సెంటర్‌కు తరలించారు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు

# విద్యార్థులకు పుస్తకాలు, పలకల పంపిణీ



**మల్దకల్, జూన్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోనినాగర్ దొడ్డి ప్రాథమిక కొన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల నుండి 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఉచితంగా పుస్తకాలు, పలకల పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ సత్యన్న విద్యార్థులకు తమ చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జార్జి,పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య,మహిళా సంఘాల లీడర్లు వార్డు సభ్యులు మోహన్ గౌడ్, గోపిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికై.. ఎంపీని కలిసి

**పాపన్నపేట, జూన్ 16 (జనంసాక్షి) :** మెదక్ ఎంపీ రఘునందన్ రావును మంగళవారం హైదరాబాద్‌లో నార్సింగి గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికీ సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరమని ఎంపీని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తామని తెలిపినట్లు వారు వివరించారు. నార్సింగి గ్రామసర్పంచ్ దారబోయిన మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్,మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,వార్డు సభ్యులు గుమ్మడి నారాయణ,నవీన్,శ్రీరామ్ గోపాల్ ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**చిన్నశంకరంపేట జూన్ 16 (జనంసాక్షి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందించినట్లు మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకుపాఠ్యపుస్తకాలు అందించారు. పాఠశాలల పునర్ ప్రారంభం కావడంతో పాఠశాలల్లో చెత్తాచెదారాన్ని తొలగించి తరగతి గదిలలో పరిశుభ్రత ఉండేటట్లు, కిచెన్ షెడ్ లో పరిశుభ్రత, ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.

అనంతరం మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ మాట్లాడుతూ, మండలంలోని 56 పాఠశాలలకు 18, వేల పాఠ్య పుస్తకాలు రాగా అన్ని పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎఫ్ ఆర్ ఎస్ ఉదయం సాయంత్రం పాటించాలని తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఈ ఏడు పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు పొందేటట్లు ఉపాధ్యాయులు చూడాలని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**- ప్రధానోపాధ్యాయురాలు మాధురి**




**మునిపల్లి, జూన్ 16 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన ఉంటుందని కంకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి పేర్కొన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలోని కంకోల్ ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు , నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభా గల ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని గుర్తు చేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందని మాధురి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేష్ , ఉప సర్పంచ్ అఫ్సర్ , వార్డు మెంబరు జమీర్, గ్రామ పెద్దలు గౌసోద్దీన్, అజారుద్దీన్, రాములు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం..

**- 20వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 16 (జనంసాక్షి):** ఈ నెల 20వ తేదీ శనివారం నిర్వహించనున్న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. “రాజీయే రాజమార్గం” అని పేర్కొంటూ, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్‌లోకి ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు...



**గుమ్మడిదల, జూన్ 16 (జనంసాక్షి) :** గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజక వర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, గ్రామ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారిలో మధు, హర్ష, అనిల్ కుమార్, అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్, శ్రీను, హరీష్, నరేష్, సాజిద్ ఖాన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిలుగు విత్తనాలు

# 50% సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశాము

**- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**



**కొల్చారం, జూన్ 16 (జనంసాక్షి):** కొల్చారం మండల రైతులు సేంద్రియ సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించడానికి, వ్యవసాయ శాఖ ద్వారా జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకి పంపిణి చేయ డం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వల్ల తగ్గుతున్న భూసారాన్ని పెంచే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

**జీలుగు విత్తనాల ప్రయోజనాలు :**

భూసారం పెరుగుదల విత్తనాలను చల్లి, 35 నుంచి 45 రోజుల తర్వాత పూత రాకముందే నేలలో కలియ దున్నినట్లయితే, సుమారు 12 టన్నుల జీవ పదార్థం నేలలోకి చేరుతుంది. దీనివల్ల సేంద్రియ కర్బన పదార్థం పెరిగి, భూమి సారవంతమవుతుంది. జీవపదార్థం పెరగడం వల్ల నేలలో మొక్కలకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంఖ్య పెరుగుతుంది. పంట మార్పిడి జరగడం వల్ల వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు, సుడిదోమ వంటి తెగుళ్ల ఉధృతి తగ్గుతుంది.

జీలుగు మొక్క గాలిలోని నత్రజనిని నేలలో నిక్షిప్తం చేయడం ద్వారా యూరియా వంటి రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. ఈ పద్ధతి వల్ల నేల నీటిని నిల్వ చేసుకునే శక్తి పెరుగుతుందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి అన్నారు.

# వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**వెల్దుర్తి, జూన్ 16 (జనంసాక్షి):** వెల్దుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, వాటి దర్యాప్తు పురోగతిపై తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజును అడిగి వివరాలు తెలుసుకున్నారు. పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని ఆయనసూచించారు. ముఖ్యంగా ఎక్కువ కేసు రాజి ద్వారానే పరిష్కరించాలని ఆయన సూచించారు ప్రతిరోజు వాహన తనిఖీలను నిర్వహించి సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లను లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు జాతీయ లోక్ అదాలత్ ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ వెంకట రాజా గౌడ్ మెదక్ సిఐ సందీప్ రెడ్డి వెల్దుర్తి ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# భూముల విలువలు పెరగడంతో తగ్గిన రిజిష్ట్రేషన్లు

**- గతంలో రోజుకు 15నుండి 20 వరకు జరిగేవి**

**- ప్రస్తుతం 12, 13 లోపే రిజిష్ట్రేషన్లు**




**కోహీర్, జూన్ 16 (జనంసాక్షి):** ప్రభుత్వం వారం రోజుల క్రితం భూముల విలువలను పెరగడంతో భూములు కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మండల కేంద్రంలో ఎకరా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సు మారుగా 30 వేల రూపాయలు అవుతుండేవని, అదే గ్రామాలలో అయితే 20 వేల రూపాయల వ రకు ప్రభుత్వపరంగా చలాన్లను కట్టేవారు. ప్ర స్తుతం ప్రభుత్వం భూమి విలువలను పెంచడంతో రిజిస్ట్రేషన్ల ఛార్జీలను కూడా రెట్టింపు. చేశారు. గతంలో ప్రతిరోజు 10 నుండి 30 వరకు రిజిస్ట్రే, ఇప్పుడు మాత్రం, 12 నుండి 13 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగు తున్నాయి. ప్రస్తుతం మండల పరిధిలోని వివిధ గ్రామా లలో ఎక రా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సుమారుగా 37 వేల వరకు ఖర్చు అవుతుందని, మండల కేంద్రంలో రిజిస్ట్రేషన్ జరిగితే ఒక ఎకరానికి సుమారుగా 54 వేల రూపాయలకు పైగానే ప్రభుత్వానికి చాలాన్లు కట్టవలసి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు... ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం ధరలు పెంచినప్పటి నుండి రిజిస్ట్రేషన్లు తగ్గాయి అనేది నిజం.... రిజిస్ట్రేషన్లు చేసుకున్న రైతులకు పాస్ బుక్కులు తొందరగా రాకపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తాము లక్షలాదిటికీ తమకు పాస్బుక్కులు తొందరగా రావడం లేదని, ప్రభుత్వం స్పందించి భూములను కొను గోలు చేసిన రైతులకు వెనువెంటనే ఆన్లైన్ పాస్ బుక్ లను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకో వాలని రైతులు విన్నవిస్తున్నారు..

# విత్తనాలు, ఎరువులు అదిక ధరలకు అమ్ముతున్నవారిపై చర్యలు తీసుకోవాలి

**- యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలి**

**- నకిలీ విత్తనాలను అరికట్టాలి**

**- రైతుసంగం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు**

**- జిల్లా వ్యవసాయ అధికారికి రైతు సంగం వినతి పత్రం**



**సంగారెడ్డి, జూన్ 16 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు అదిక ధరలకు అమ్ముతున్న పెర్టీ లైజర్ షాప్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ కి వినతి పత్రం . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫెర్టిలైజర్ షాపు యాజమాన్యాలు అధిక ధరలకు ఎరువులు విత్తనాలను విక్రయిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు.డీ ఏ పి, యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుమందులు అమ్మకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. లైసెన్సు లేకుండా నడుస్తున్న షాపులపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలని అన్నారు. రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాల బారిన పడకుండా క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటనలు చేయాలని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ఎరువులు విత్తనాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సంవత్సరం వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని పెసలు మినుములు , కందులు సోయాబీన్ వంటి విత్తనాలను అధిక మొత్తము అధికారులు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు యాదయ్య, పాల్గొన్నారు.

# ఆడిపాడాల్సిన బాల్యం ఆసుపత్రిలో

**- కన్నీరే దిక్కుగా .. పట్నం ప్రయాణం**



**పాపన్నపేట, జూన్ 16 (జనంసాక్షి) :** మహమ్మారి అ పేద కుటుంబం పై పంజా విసిరింది. వ్యాధి తీవ్రత తెలిసి శోకంలో మునిగారు. మెదక్ జిల్లాలో 6 ఏండ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో అ కుటుంబానికి దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. పాపన్నపేట మండల కేంద్రం నాయిబ్రాహ్మణ కుటుంబానికి చెందిన మంగళి సాయిబాబ – శోభ దంపతుల 6 సంవత్సరాల కుమారుడు యువన్ను 2024 నుండి మహమ్మారి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. వైద్యానికి అ కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది వరకే తల్లి శోభ ప్రసూతి అనారోగ్యానికి గురి కాగా 6 లక్షల వరకు ఖర్చు అయింది. బాలుడి తాత గంగారాం మరణం వారిని ఆగదాం లోకి నెట్టేసింది. ఇప్పుడు బాలుడి వైద్యం కోసం పల్లె నుండి పట్నం వరకు వెళ్ళాలి. అసలే పేద కుటుంబం కావడంతో వారికీ కన్నీరే దిక్కుగా మారింది. వైద్యానికి ఆర్థిక భరోసా కై తోచినంత తగు సాయం చేసే దయ ఉన్న దాతలు .. చరవాణి నెంబర్ 8096106545 కు ఫోన్ పే,లేదా వారిని సంప్రదించాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు .

## ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతానికి బీఎల్‌ఓలు కీలకం

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 16 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతానికి బీఎల్‌ఓల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర (బీఎల్ఓలు) కీలకం అని వివరించారు. జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, డూప్లికేట్ ఓట్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేసి, వాటి స్వీకరణకు సంబంధించిన అంగీకార పత్రాన్ని (అక్నాలెడ్జ్‌మెంట్) తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు తొలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు. సేకరించిన సమాచారం ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు ప్రదర్శిస్తారన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, పేర్ల తొలగింపు (లేదా) సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చ



న్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. డివిజన్, ఏఈఆర్ఓ స్థాయిలలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎస్ఐఆర్ లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పై బీఎల్ఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. చాలా జాగ్రత్తగా ఎక్కడ కూడా తప్పు జరగకుండా ఈ ప్రక్రియను చేపట్టాలని, ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : పుష్పనగేష్



**రామచంద్రపురం, జూన్16 (జనంసాక్షి):** రామచంద్రపురం డివిజన్‌లో వివిధ కాలనీల్లో మంజూరైన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో పాటు, కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి పనులు అసంపూర్తిగా ఉన్నాయని తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసులతో కలిసి మంగళవారం ఆయన జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

గతంలో తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో ప్రజల అవసరాల మేరకు మంజూరైన పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పుష్పనగేష్ వివరించారు.

దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సంబంధిత ప్రాంతాలను పరిశీలించి కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఇక శ్రీసాయినగర్ కాలనీలో మిగిలిన రెండు రోడ్లు, మల్లికార్జుననగర్ కాలనీలో రోడ్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాలనీవాసులతో కలిసి పుష్పనగేష్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఓట్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ

- బిఎల్ఎ కీలక బాధ్యత
- ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్లు పూర్తిస్థాయిలో పనిచేయాలి
- బిజెపి కుట్ర రాజకీయాలను తరిమికడదాం
- 12 ఏళ్లు దేశంలో ఉండి బిజెపి చేసింది ఏమీ లేదు
- మీనాక్షి నటరాజన్ పై కీలక పాత్ర బిజెపి దే
- పవన్ కళ్యాణ్ బిజెపి ఆడిస్తున్న కీలుబొమ్మ
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో ఫైర్
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,
- మంత్రి దామోదర్ రాజనర్సింహ, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో ఎస్ ఐ ఆర్ పై బూత్ లవెల్ ఏజెంట్ల శిక్షణ సమావేశం





**సంగారెడ్డి జూన్ 16 (జనంసాక్షి):** ఓట్ల జాబితా పరదర్శకంగా జరగాలని 2022 ఎస్ఐ ఆర్ పై బి ఎల్ ఏ కీలక బాధ్యతలు వహించి ఓట్ల జాబితా ప్రక్రియను సజ్జావంగా నిర్వహించాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు మంగళవారం సంగారెడ్డి పట్టణంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన ఓటర్ జాబితా సమగ్ర బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ తరగతుల సమావేశం సంగారెడ్డి పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు శిక్షణ తరగతులకు సంగారెడ్డి నియోజకవర్గం 296 మంది బిఎల్ఎ లు హాజరయ్యారు

ఈ శిక్షణ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి పి సి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథులకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో కుట్ర పూరిత రాజకీయ పరిణామాలు మొదలయ్యాయని ఓటర్ జాబితా సమగ్ర సవరణ సవుగా జరిగే విధంగా బూత్ లెవెల్ ఏజెంట్ల కీలక పాత్ర అని అన్నారు 2002 సంవత్సరం నుండి 2026 సంవత్సరాల వరకి ఓటర్ జాబితా సమగ్ర సవరణ పై దృష్టి పెట్టి ప్రతి ఒక్కరి ఓటు ఉండే విధంగా బూత్ లెవెల్ ఏజెంట్ లో కీలకపాత్ర అని అన్నారు

కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా సమగ్ర నిర్ణయంనీ క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల ఓట్లు ఉన్నాయా లేవా అని తప్పనిసరిగా చూసి బూత్ లెవెల్ ఏజెంట్లు చూడాలని అన్నారు గ్రామాల్లో పట్టణం లో బి ఎల్ ఏ లేదే తప్పనిసరిగా పనిచేసే ఓట్లు ఉండే విధంగా చూడాలని బిజెపి ప్రభుత్వం ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు తమ తమ ఓట్లను నమోదు చేసుకోవాలని కోరారు నెలరోజులపాటు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతుందని ఉన్నారు అక్టోబర్ రెండు వరకు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.

దేశంలో 12 ఏండ్లు అధికారంలో ఉండి ఏమి చేసింది లేదని జైశ్రీరామ్ అంటూ ఓట్లు వేసుకునడమే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు.

కక్షపూరితంగానే మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆయన మండిపడ్డారు పవన్ కళ్యాణ్ బిజెపి చేతిలో కీలుబొమ్మని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంకు పది రోజులపాటు అన్నం మానేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు తెలంగాణ లో ఏం చేస్తారని ఆయన మండిపడ్డారు అభివృద్ధిని వదిలేసి ఫామ్ హౌస్ కి పరిమితమైన కెసిఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. 85 వేల ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

రానున్న ఎన్నికల్లో 100కు పై సీట్లను కాంగ్రెస్ పార్టీ సాధించి మళ్లీ అధికారం తగ్గించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాలు కుట్ర పూరిత రాజకీయాలు జరుగుతున్నాయని అన్నారు. చీఫ్ ఎన్నికల కమిషన్ బిజెపికి తొత్తుగా మారిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మాత్రం బిజెపికి ఓట్లు పడవు అన్న ఓట్లను తొలగించడమే బిజెపి బెంగాల్ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని అన్నారు. మా ఓట్లు క్షేమంగా ఉండాలంటే బిఎల్ఎలు కీలకంగా పని చేయాల్సి ఉంటుంది అన్నారు. దేవుళ్ళు ఎవరికి వ్యతిరేకం కాదని దేవుడి పేరు చెప్పి బిజెపి జైశ్రీరామ్ అని ఓట్లు వేసుకుంటుందని అన్నారు జై శ్రీమనే పదం అందరికీ వర్తిస్తుందని అందరి దేవుడని అన్నారు దేవుని పేరు చెప్పి ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎం ఏ ఫయాం, పృథ్వి, దయాకర్, కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, తోపాజి అనంత కిషన్, గాలి అనిల్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జడ్చర్లలో శాంతి భద్రతల భరోసా

**- ఆర్ఏఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్**
**- జడ్చర్ల టౌన్ సబ్ఇన్‌స్పెక్టర్ మల్లేష్**




**జడ్చర్ల, జూన్ 16 (జనంసాక్షి):** జడ్చర్ల టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి జడ్చర్ల పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మంగళవారం చేపట్టిన ఈ కవాతు, ప్రజల భద్రతను పెంపొందించడం, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా సాగింది. టౌన్ పరిధిలోని కావేరమ్మపేట, సెజ్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా జీవించేలా భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని ఎస్ఐ మల్లేష్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను అరికట్టడానికి పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతోందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**- పుస్తకాలు అందజేసిన రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్**



**వెల్దండ జూన్ 16 (జనంసాక్షి) :** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో వెల్దండ మండలం లోని పోతేపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సందడితో కళకళలాడింది. 2026-27 విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు, వార్డు సభ్యులు శివ,మార్కండేయుడు, ఉడుత శివ యాదవ్, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ పై రైతులకు అవగాహన

**- రైతులకు ఉచితంగా కంది విత్తనాల అందజేత**




**న్యాల్‌కల్, జూన్ 16, (జనంసాక్షి) :** జాతీయ ఆహార భద్రతా పథకం, రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం న్యాల్ కల్ లోని రైతు వేదికలో యూరియా యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి బిక్షపతి రైతులకు యూరియా యాప్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశం మేరకు పప్పు దినుసుల సాగు విస్తీర్ణం పెంచేందుకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి డీఎస్పీ కార్యాలయ తనిఖీ

**- డీఎస్పీ కార్యాలయ రికార్డుల పరిశీలన,**
**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**




**సంగారెడ్డి జూన్ 16 (జనంసాక్షి):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలనీ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం సంగారెడ్డి సబ్-డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ రికార్డులను, దర్యాప్తులో ఉన్న కేసులను పరిశీలిస్తూ వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసులు, అత్యాచార కేసులు, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి కేసులో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతినెల తప్పనిసరిగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను గుర్తించి అవసరమైతే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. నేరాల నివారణలో, జరిగిన నేరాలను ఛేదించడంలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎస్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. తనిఖీలకు సంబంధించిన విజిటింగ్ కాపీలను జిల్లా పోలీసు కార్యాలయానికి సకాలంలో పంపించాలని సూచించారు. ప్రతి రికార్డు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డీఎస్పీ కార్యాలయ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హై-రిస్క్ బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స విజయవంతం

**- మహబూబ్‌నగర్‌కు చెందిన 53 ఏళ్ల రోగికి యశోదా ఆసుపత్రిలో ఆపరేషన్**




**మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 16 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా ముండారి తండాకు చెందిన 53 ఏళ్ల ముడావత్ రాజు నాయక్‌కు హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన హై-రిస్క్ బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో తీవ్రమైన అడ్డంకులు ఏర్పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి ఈ శస్త్రచికిత్స ద్వారా కొత్త జీవితం లభించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యుల వివరాల ప్రకారం, రోగి తీవ్రమైన ఛాతినొప్పి, చెమటలు పట్టడం, తల తిరగడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి చేరుకున్నాడు. పరీక్షల్లో కరోనరీ ఆర్టరీ డిసీజ్, అక్యూట్ కొరోనరీ సిండ్రోమ్, యాంటీరియర్ వాల్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్, తీవ్రమైన వెంట్రిక్యులర్ సిస్టోలిక్ డిస్‌ఫంక్షన్, ట్రిపుల్ వెసెల్ డిసీజ్‌తో పాటు మధుమేహం, రక్తపోటు సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో యశోదా ఆసుపత్రి కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్ డా. వెంగల్ రెడ్డి నాయకత్వంలో ఆఫ్-పంప్ కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్స నిర్వహించారు. గుండెను ఆపకుండా బీటింగ్ హార్ట్‌పైనే నాలుగు కరోనరీ బైపాస్ గ్రాఫ్టులను అమర్చడం ఈ శస్త్రచికిత్స ప్రత్యేకతగా వైద్యులు పేర్కొన్నారు. అలాగే దెబ్బతిన్న కరోనరీ ధమనిలో ఎండార్టెరెక్టమీ నిర్వహించి, అత్యంత ప్రమాదకరమైన గుండె పరిస్థితిని సమర్థవంతంగా అధిగమించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణ, వెంటిలేటర్ సపోర్ట్, ఆక్సిజన్, యాంటీబయాటిక్స్, గుండె మందులు, ఛాతి ఫిజియోథెరపీ తదితర చికిత్సలు అందించడంతో ఆరోగ్యం మెరుగుపడిందని వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ, గుండె సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చన్నారు. ఆధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలు కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభం మరమ్మతులు పూర్తి

**- 'జనంసాక్షి' కథనానికి దిగివచ్చిన విద్యుత్ అధికారులు**


ధనసిరి గ్రామంలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం
13 Jun 2026 - Page 2
https://epaper.janamsakshi.org/clip/501024



**మొగుడంపల్లి, జూన్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని పరిధిలోని ధనసిరి గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభంపై అనే శీర్షిక జనంసాక్షి పత్రికలో కథనం రావడంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. మంగళవారం విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి ప్రత్యేక యంత్రాల సహాయం తో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.

ఈ చర్యలతో గ్రామ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన జనం సాక్షి దినపత్రికకు స్థానికులు అభినందించారు. వెంటనే స్పందించి పనులు పూర్తి చేసిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు."ప్రజా సమస్యలపై వచ్చిన వార్తలకు అధికారులు స్పందించడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.